# ఇరవై ఆరు జిల్లాలు.. 'ఆయిల్‌పామ్' ఖిల్లాలు

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

## వ్యవసాయం- అనుబంధ రంగాలు



- తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. సమ్మిళిత వృద్ధికి ఈ రంగం మెరుగైన పనితీరు చాలా ముఖ్యమైనది. వ్యవసాయం అనేది ఒక జీవన విధానం. ఇది రాష్ట్ర ప్రజల సంస్కృతి, ఆర్థిక రంగాన్ని ప్రభావితం చేస్తుంది. వ్యవసాయం శ్రామికశక్తిలో సగం మందికి ఉపాధి కల్పిస్తూనే ఉంది. అందువల్ల రాష్ట్ర ప్రణాళికాబద్ధమైన సామాజిక ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయం అన్ని వ్యూహాలకు కేంద్రంగా కొనసాగుతున్నది.
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, అటవీ, పశు సంపద, మత్స్య రంగాల స్థూల విలువను జోడించారు. 2014-15లో రూ.76,123 కోట్ల నుంచి 2021-22లో రూ.1,89,826 కోట్లకు, CAGR (AE) అదే సమయంలో 13.94% కాగా అఖిల భారత స్థాయిలో ఈ సెక్టార్ CAGR 9.55% ఉన్నది.
- వ్యవసాయ పెట్టుబడి మద్దతులో భాగంగా రైతు బంధు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 63 లక్షల మంది లబ్ధిదారులకు వర్షాకాలం 2018 యాసంగి నుంచి 2021-22 యాసంగి 8 విడతలుగా రూ.50,448 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుబీమా పథకం కింద 2018-19 నుంచి ప్రభుత్వం రూ.3763.80 కోట్లు మొత్తం 75276 మృతుల కుటుంబాలకు బదిలీ చేసింది.
- తెలంగాణలో ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం వెన్నెముకలాంటిది. దీనిలో 4 ప్రధాన ఉపరంగాలు కలిసి వ్యవసాయ, అనుబంధ రంగాలుగా పేర్కొంటారు.

**వ్యవసాయ రంగంలో వివిధ అనుబంధ రంగాల వాటా**

| | |
|---|---|
| 1. పంటలు | 44.66% |
| 2. పాడిపరిశ్రమ | 49.73% |
| 3. అడవులు, కలప | 2.38% |
| 4. మత్స్య పరిశ్రమ | 3.23% |

- రాష్ట్రంలోని 55% జనాభాకు ఉద్యోగితను కల్పించే ప్రధాన ఆధారం వ్యవసాయ రంగమే.

**తెలంగాణలో వ్యవసాయ సాగు విస్తీర్ణం**

- 2014-15లో స్థూల సాగు విస్తీర్ణం 131 లక్షల ఎకరాల నుంచి 2020-21 నాటికి 210 లక్షల ఎకరాల వరకు పెరిగింది. ఈ కాలంలో 79 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వచ్చింది.
- నీటి పారుదల ప్రాజెక్టుల్లో నిలకడగా పెట్టుబడులు పెట్టడం ద్వారా, ప్రభుత్వం చేసిన వరి సేకరణ వల్ల రైతులు సంవత్సరంలో రెండు సీజన్లలో వరి సాగు చేయడం సాధ్యమైంది.
- వ్యవసాయ పెట్టుబడి మద్దతులో భాగంగా రైతు బంధు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 8 వాయిదాల్లో (2018 వానాకాలం నుంచి యాసంగి 2021-22) 63 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. 2018-19 నుంచి రైతు బీమా పథకం కింద ప్రభుత్వం రూ.3763.80 కోట్ల మొత్తాన్ని 75,726 మృతుల రైతు కుటుంబాలకు అందించారు.
- రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మెరుగు పరచడానికి కొత్త ప్రాజెక్టులను, పాత నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఫలించడం ప్రారంభించాయి. మొత్తం స్థూల నీటిపారుదల విస్తీర్ణం 2014-15లో 62.48 లక్షల ఎకరాల నుంచి 2020-21 వరకు 136.86 లక్షల ఎకరాలకు పెరిగింది. ఈ పెరుగుదల 119 శాతం నమోదు చేసింది.
- వివిధ నీటిపారుదల ప్రాజెక్టులు, లిఫ్టులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల పునరుద్ధరణ, చెక్‌డ్యాంల కారణంగా 2020-21లో నీటిపారుదల సామర్థ్యం 85.89 లక్షల ఎకరాలకు పెరిగింది. ఈ నీటిపారుదల ప్రభావం ప్రధాన పంటల ఉత్పత్తిలో కనిపిస్తుంది. 2015-16 నుంచి 2020-21 మధ్య భారీగా వరి ఉత్పత్తి 378%, పత్తి ఉత్పత్తి 61% పెరిగింది. ఇదేకాలంలో రాష్ట్రంలో వరి ప్రధాన ఉత్పత్తిగా మారింది.
- ఇటీవల విడుదల చేసిన NSSల నివేదిక ప్రకారం, 2013లో తెలంగాణలో మొత్తం గ్రామీణ కుటుంబాల్లో 51.5% వ్యవసాయ కుటుంబాల నుంచి 2019 నాటికి 54.2 శాతానికి పెరిగింది. ఆహార, ఆదాయ భద్రతను సాధించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుంది. అనేక రైతు సంక్షేమ ఆధారిత పథకాలను అమలు చేస్తుంది.
- 2016-17లో వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు రూ. 6,611 కోట్ల నుంచి 2021-22లో రూ.26,822కు గణనీయంగా పెంచారు. 2021-22 బడ్జెట్‌లో రాష్ట్రం తన మొత్తం ఆదాయ వ్యయంలో 13.5% వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు కేటాయించింది. ఎక్కువ రాష్ట్రాలు వ్యవసాయానికి సగటు కేటాయింపు 6.3 శాతం కంటే ఎక్కువ.
- వ్యవసాయ, అనుబంధ రంగాల్లో పంటల వృద్ధిలో ప్రధాన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న, కందులు తెలంగాణలో ముఖ్యమైనవి. మొత్తం పంటల సాగు విస్తీర్ణంలో ఈ పంటల సాగు విస్తీర్ణం దాదాపు 85 శాతం. ఇందులో వరి సాగు విస్తీర్ణం 50 శాతం, పత్తి విస్తీర్ణం 28 శాతం. మొత్తం సాగులో ఈ రెండు పంటలే 78 శాతంగా ఉన్నాయి.
- 2019-20, 2020-21 మధ్య రాష్ట్రంలో జిల్లాల వారీగా స్థూల సాగు విస్తీర్ణం పెరుగుదల శాతం మొదటి ఐదు స్థానాలు కలిగిన జిల్లాలు

**జిల్లా**

1. మెదక్ 2. వికారాబాద్
3. మహబూబ్‌నగర్ 4. జనగామ
5. యాదాద్రి

**వ్యవసాయ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత**

- దేశంలో మొత్తం ఆహార ధాన్యాల విస్తీర్ణంలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ 15వ స్థానంలో ఉంది.
- దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ 12వ స్థానంలో ఉన్నది. అలాగే మొత్తం ఆహార ధాన్యాల ఉత్పాదకతలో చండీగఢ్ మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ 5వ స్థానం దక్కించుకుంది.

**ఉద్యానవన పంటలు**

- 2020-21లో రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం 11.57 లక్షల ఎకరాలు ఉండగా దీని ఉత్పత్తి 59.03 లక్షల మెట్రిక్ టన్నులు ఉంది. తెలంగాణలో హార్టికల్చర్ కింద ఉన్న ప్రాంతం మొత్తం వ్యవసాయ విస్తీర్ణంలో 11.57లక్షల ఎకరాలు ఉంది. అయితే ఈ రంగం ఉత్పత్తుల విలువ పరంగా 26 శాతం సహకారం అందిస్తుంది. (వ్యవసాయ పంటల విలువ రూ.89,058 కోట్లు, ఉద్యాన పంటల విలువ రూ.22,774 కోట్లు). 2015-16, 2020-21 మధ్య ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం 304 శాతం వృద్ధి చెందింది. మామిడి, తీపి నారింజ, యాసిడ్ లైమ్, జామ, దానిమ్మ, టొమాటో, బెండకాయ, ఆయిల్ పామ్, జీడిపప్పు, పసుపు మొదలగునవి మన రాష్ట్రంలోని ప్రధాన ఉద్యాన పంటలు. 2020-21లో, మొత్తం హార్టికల్చర్ ఉత్పత్తి 59.03 LMT, 2015-16తో పోలిస్తే 101% పెరిగింది.
- రాష్ట్రంలో వివిధ రకాలైన పంటలతో పాటు ఉద్యానవన పంటల ఉత్పత్తి కూడా పెరిగింది. ప్రభుత్వం ఉద్యానవన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నది. దీని కోసం పాలిహౌసెస్‌కు కూరగాయల పంట కాలనీలను, సరికొత్త వ్యవసాయ పద్ధతులను వ్యాప్తి చేయటం ద్వారా ఈ పంటలను ప్రోత్సహిస్తున్నారు.
- తెలంగాణలో ఉద్యానవన పంటల కింద విస్తీర్ణం 214.48 లక్షల ఎకరాలు ఉంది. విలువ పరంగా నీటి ఉత్పత్తులు 26% ఆక్రమిస్తున్నాయి. 2015-16లో ఈ పంటల కింద విస్తీర్ణం 3.8 లక్షల ఎకరాలు. ఉద్యానవన ఉత్పత్తులను పెంచటం కోసం సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ GVAలో దీని వాటా పెరిగింది. 2018-19లో 26.6% కాగా 2019-20లో 29.9% ఉన్నది. వ్యవసాయ ఉద్యానవన పంటల విస్తీర్ణం ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.
- దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా ఎక్కువ విస్తీర్ణంలో పసుపు ఉత్పత్తి అవుతుంది. దీంతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. మిర్చి సాగులో రెండో స్థానం ఆక్రమించింది. ఆయిల్‌పామ్ విస్తీర్ణంలో 6వ స్థానంలో, ఉత్పాదకతలో 1వ స్థానంలో కలదు. మామిడి పంట విస్తీర్ణంలో 7వ స్థానంలో, ఉత్పత్తిలో 6వ స్థానంలో ఉంది. మొత్తం కూరగాయల ఉత్పత్తిలో 15వ స్థానం, విస్తీర్ణంలో 16వ స్థానంలో ఆక్రమించింది.

**ఉత్పాదకత (లక్షల మెట్రిక్ టన్నులు)**

| పంట రకం | 2015-16 | 2020-21 |
|---|---|---|
| పండ్లు | 12.15 | 23.89 |
| కూరగాయలు | 12.67 | 22.03 |
| పూలు | 0.08 | 0.5 |
| మొక్కలు | 0.02 | 3.86 |
| సుగంధ ద్రవ్యాలు | 4.4 | 8.51 |

**ఆయిల్‌పామ్ ఉత్పత్తి**

- రైతుల ఆదాయాన్ని పెంచటంలో భాగంగా ప్రభుత్వం మంచినూనె ఉత్పత్తిని పెంచటానికి గట్టి చర్యలు తీసుకున్నది. కేంద్ర ప్రభుత్వం మంచినూనె ఉత్పత్తిని నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ ఆయిల్‌పామ్ కింద ఉత్పత్తిని పెంచి స్వావలంబన సాధించటానికి, దీంతో పాటు తెలంగాణ ప్రభుత్వం కూడా ఆయిల్‌పామ్ విస్తీర్ణాన్ని పెంచి ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ప్రయత్నిస్తుంది.
- తెలంగాణలో ఆయిల్‌పామ్ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. రైతులకు ఆదాయాలు పెరుగుతాయి. దేశంలో మన రాష్ట్రం ఆయిల్‌పామ్ ఉత్పత్తిలో 2వ స్థానంలో, నూనె వెలికితీతలో మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 26 జిల్లాలను ఆయిల్‌పామ్ పంట విస్తీర్ణం కిందికి తీసుకురావటానికి గుర్తించింది.

**ఆయిల్‌పామ్ సాగు**

- ఆయిల్‌పామ్ సాగు అత్యధిక చమురు దిగుబడినిచ్చే శాశ్వత పంట అయినందున దేశీయంగా ఎడిబుల్ ఆయిల్ లభ్యతను పెంపొందించుకోవడంలో విశిష్టత ఉంది. నీటిపారుదల, సరైన నిర్వహణతో, ఆయిల్‌పామ్ రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశం ఉంది. ఇతర నూనెగింజల పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ హెక్టారుకు 10 నుంచి 46 రెట్లు ఎక్కువ నూనెను ఉత్పత్తి చేస్తుంది. హెక్టారుకు 4 టన్నుల నూనె దిగుబడిని కలిగి ఉంటుంది. అందువల్ల ఇది సాగుకు అపారమైన సామర్థ్యం కలిగి ఉంది.

**రాష్ట్రానికి అవకాశం**

- దేశంలో ఎడిబుల్ ఆయిల్ వినియోగం సంవత్సరానికి 22 మిలియన్ MTలు, తలసరి వినియోగం 16 కిలోలు/వ్యక్తి, అయితే దేశంలో ఉత్పత్తి 7 మిలియన్ MTలు మాత్రమే. ఇండోనేషియా, మలేషియా నుంచి భారీ విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించి దిగుమతుల ద్వారా 15 మిలియన్ మెట్రిక్‌ల వంట నూనెల లోటు తీర్చుతుంది. మొత్తం ఎడిబుల్ ఆయిల్ దిగుమతుల్లో, పామాయిల్ 60% అంటే, సంవత్సరానికి రూ.60,000 నుంచి 70,000 కోట్ల విలువైన నూనెలను దిగుమతి చేసుకుంటుంది. మొత్తం దిగుమతుల్లో 9-10 మిలియన్ మెట్రిక్‌టన్నుల నూనెలు ఉన్నాయి.
- ప్రస్తుతం దేశంలో ఆయిల్‌పామ్ సాగు 3.30 లక్షల హెక్టార్లలో చేపట్టారు. వార్షిక తాజా పండ్ల బంచ్ (FFB) ఉత్పత్తి 16.85 లక్షల MTలు, క్రూడ్ పామ్‌ఆయిల్ (CPO) ఉత్పత్తి 2.81 లక్షల MT. దేశంలో ఆయిల్‌పామ్ కింద స్వీయ-సమృద్ధి సాధించడానికి, అదనంగా 28 లక్షల హెక్టార్లు (70 లక్షల ఎకరాలు) అవసరం.

### ప్రాక్టీస్ బిట్స్

1. తెలంగాణలో వరిని ఎక్కువగా ఏ జిల్లాలో ఉత్పత్తి చేస్తున్నారు?
   1) నాగర్‌కర్నూల్ 2) కరీంనగర్
   3) నల్లగొండ 4) సిద్దిపేట
2. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం అధికంగా ఉన్న జిల్లా?
   1) ఖమ్మం 2) భద్రాద్రి కొత్తగూడెం
   3) మెదక్ 4) వికారాబాద్
3. భారతదేశంలో పసుపును అధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం?
   1) మధ్యప్రదేశ్ 2) కేరళ
   3) తెలంగాణ 4) బీహార్
4. మామిడి విస్తీర్ణంలో దేశంలో తెలంగాణ స్థానం?
   1) 1 2) 2 3) 7 4) 4
5. భారత ఉద్యానవన పంటల పరిశోధన కేంద్రం ఎక్కడ ఉంది?
   1) పుణె (మహారాష్ట్ర)
   2) హైదరాబాద్ (తెలంగాణ)
   3. గుంటూరు (ఆంధ్రప్రదేశ్)
   4. బెంగళూరు (కర్ణాటక)

**సమాధానాలు**
1. 3 2. 2 3. 3 4. 3 5. 4

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### బీవోబీలో...

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 79
- పోస్టులు: మేనేజర్, రిలేషన్‌షిప్ మేనేజర్, ఎంఐఎస్ మేనేజర్, టెస్టింగ్ స్పెషలిస్ట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 19
- వెబ్‌సైట్: www.bankofbaroda.co.in

### పోర్ట్‌లో...

కోల్‌కతాలోని శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 13
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్ సెక్రటరీ, సీనియర్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 20
- వెబ్‌సైట్: https://smpportkolkata.in

### బెల్‌లో...

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 77
- పోస్టులు: ట్రెయినీ మేనేజర్, ప్రాజెక్ట్ ఇంజినీర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: నవంబర్ 9
- వెబ్‌సైట్: http://www.bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఉద్యమచరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశ స్థానిక స్వపరిపాలన పితామహుడిగా ఎవరిని అభివర్ణిస్తారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

## ఆధునిక భారతదేశ చరిత్ర

అక్టోబర్ 15 తరువాయి

**178. భారత్‌లో రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని డల్హౌసీ ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టాడు?**
ఎ) 1847 బి) 1848
సి) 1849 డి) 1850

**179. భారత్‌లో సైన్య సహకార పద్ధతని లార్డ్ వెల్లస్లీ ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టాడు?**
ఎ) 1796 బి) 1797
సి) 1798 డి) 1799

**180. అసఫ్‌జాహీలకు సంబంధించి కింది వాక్యాలను గుర్తించండి.**
1. దేశంలో బ్రిటిష్‌వారి సైన్య సహకార పద్ధతికి ఆమోదం తెలిపిన మొదటి రాజ్యం నిజాం రాజ్యం
2. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారికి సహకరించినందుకు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు బ్రిటిష్ ప్రభుత్వం హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ అని బిరుదుతో సత్కరించింది
3. 1918లో ఉస్మాన్ అలీఖాన్ భారతదేశంలోనే మొదటి ఉర్దూ బోధనా భాషగా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు
ఎ) 1, 2, 3 బి) 1
సి) 2, 3 డి) 3

### భారత్‌లో బ్రిటిష్ సంస్కరణలు

**181. కింది రెండు వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) - బ్రిటిష్ వారు రెవెన్యూ విధానం, సైన్య సహకార విధానం, రాజ్య సంక్రమణ విధానాల ద్వారా దేశంలో తమ అధికారాన్ని సుస్థిరం చేసుకున్నారు
కారణం (ఆర్) - 1773లో చేసిన రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం భారత్‌లో బ్రిటిష్‌వారు 1600 నుంచి 1772 వరకు ఆక్రమించిన భూభాగాలన్నింటిపై సంపూర్ణ పాలనాధికారాన్ని పార్లమెంట్ నియమించిన గవర్నర్ జనరల్ అతని కౌన్సిల్ సభ్యులు పొందారు
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ



**182. శాశ్వత భూమి శిస్తు విధానం లేదా జమిందారీ విధానాన్ని ప్రవేశపెట్టింది ఎవరు?**
ఎ) వారెన్ హేస్టింగ్స్
బి) చార్లెస్ మెట్కాఫ్
సి) కారెన్ వాలిస్
డి) సర్ జాన్ షోర్

**183. శాశ్వత భూమి శిస్తు విధానం లేదా జమిందారీ విధానాన్ని రూపకల్పన చేసింది ఎవరు?**
ఎ) వారెన్ హేస్టింగ్స్
బి) చార్లెస్ మెట్కాఫ్
సి) కారెన్ వాలిస్
డి) సర్ జాన్ షోర్

**184. బ్రిటిష్ వారి రెవెన్యూ విధానాలు, ప్రవేశపెట్టిన సంవత్సరాలను సరిగా జతచేయండి.**
1. శాశ్వత శిస్తు విధానం ఎ. 1792
2. రైత్వారీ విధానం బి. 1793
3. మహల్వారీ విధానం సి. 1822
ఎ) 1-సి, 2-బి, 3-ఎ
బి) 1-బి, 2-ఎ, 3-సి
సి) 1-ఎ, 2-బి, 3-సి
డి) 1-బి, 2-సి, 3-ఎ

**185. శాశ్వత పన్ను విధానంలో పేష్కస్ అంటే ?**
ఎ) జమిందార్ల రైతులనుంచి వసూలు చేసి కంపెనీకి చెల్లించాల్సిన పన్ను మొత్తం
బి) వేలం పాట విధానం
సి) రైతు జమిందారుకు చెల్లించే పన్ను
డి) పన్ను రాయితీ

**186. రైత్వారీ విధానాన్ని 1792లో ఏ ప్రదేశాల్లో ప్రవేశపెట్టారు?**
ఎ) బెంగాల్, బీహార్, ఒడిశా
బి) మద్రాస్ ప్రెసిగెన్సీ, బాంబే ప్రెసిడెన్సీ
సి) పంజాబ్
డి) మధ్య భారత్

**187. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
1. మహల్వారీ విధానం అనేది శాశ్వత భూమి శిస్తు విధానానికి, రైత్వారీ విధానానికి మధ్యే మార్గం
2. మహల్వారీ విధానంలో గ్రామ పెద్దకు శిస్తు వసూలు చేసే అధికారం ఉంటుంది. వీరిని లంబార్‌దార్‌లు అంటారు
3. ఈ విధానం వల్ల బ్రిటిష్ వారి అధికారం, పరిపాలన వ్యవస్థ సుస్థిరమయ్యింది
ఎ) 1, 2 బి) 2
సి) 1, 2, 3 డి) 1

**188. కింది అంశాలను జతచేయండి.**
1. సివిల్ సర్వీసెస్ పితామహుడు ఎ. లార్డ్ రిప్పన్
2. మనుస్మృతి ఆంగ్ల అనువాదం బి. కల్నల్ బర్డ్
3. మహల్వారీ పద్ధతి రూపకర్త సి. సర్ విలియం జోన్స్
4. హంటర్ కమిషన్ డి. కారన్ వాలిస్
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**189. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం రచనను ఆంగ్లంలోకి తర్జుమా చేసింది?**
ఎ) విలియం వార్డ్
బి) వారెన్ హేస్టింగ్స్
సి) జొనాథన్ డంకన్
డి) సర్ విలియం జోన్స్

**190. రాజ్య సంక్రమణ విధానం ద్వారా లార్డ్ డల్హౌసీ ఆక్రమించిన రాజ్యాన్ని గుర్తించండి?**
ఎ) సతారా బి) పంజాబ్
సి) నాగ్‌పూర్ డి) మద్రాస్

**191. బ్రిటిష్ కాలంలో సివిల్ సర్వీసెస్‌కు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. 1853 చార్టర్ చట్టం భారతీయులను సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో నియమించడానికి మొదటిసారి అనుమతించింది
2. భారత్‌లో స్టాట్యుటరీ సివిల్ సర్వీస్‌ను లార్డ్ లిట్టన్ ప్రవేశపెట్టాడు
3. 1919 భారత ప్రభుత్వ చట్టం సివిల్ సర్వీస్ పరీక్షలు ఇండియాలోనే జరగాలని నిర్దేశించింది. దీనిప్రకారం 1922 నుంచి ఇండియాలోనే సివిల్ సర్వీస్ పరీక్షలను నిర్వహించారు
ఎ) 1 బి) 2
సి) 3 డి) 1, 2, 3

**192. కాదాంబనీ గంగూలీ ప్రత్యేకత ఏమిటి?**
ఎ) భారతదేశంలో మొదటి మహిళా గ్రాడ్యుయేట్
బి) దేశంలో మొదటి సివిల్ సర్వెంట్
సి) దేశంలో మొదటి మహిళా పోలీస్ అధికారి
డి) విదేశీ విశ్వవిద్యాలయంలో చదివిన మొదటి భారతీయ మహిళ

**193. సంపద తరలింపు సిద్ధాంతాన్ని వివరించింది ఎవరు?**
ఎ) బాల గంగాధర్ తిలక్
బి) సత్యేంద్రనాథ్ ఠాగూర్
సి) దాదాబాయ్ నౌరోజీ
డి) రమేష్ చంద్ర దత్తా

**194. జతపరచండి.**
1. విద్యావిధాన సమీక్షకు మొదటి కమిటీ ఎ. హంటర్ కమిషన్
2. కలకత్తా వర్సిటీ పనితీరు సమీక్షకు కమిటీ బి. శ్లాడర్ కమిటీ
3. భారత్‌లో కేంబ్రిడ్జ్ వర్సిటీ తరహా విద్య సూచించిన కమిటీ సి. సార్జంట్ కమిటీ
4. విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలని సూచించిన కమిటీ డి. ఉడ్స్ డిస్పాచ్
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**195. భారతదేశ స్థానిక స్వపరిపాలన పితామహుడిగా ఎవరిని అభివర్ణిస్తారు?**
ఎ) లార్డ్ రిప్పన్
బి) కారన్ వాలిస్
సి) వారెన్ హేస్టింగ్స్
డి) లార్డ్ వెల్లస్లీ

**196. బ్రిటిష్ పాలనలో న్యాయ సంస్కరణలకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. భారత్‌లో న్యాయ వ్యవస్థపై శ్రద్ధ చూపిన మొదటి గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్. ఇతను స్థానిక వివాదాల పరిష్కారానికి మున్సిఫ్ కోర్టులు, జిల్లా స్థాయిలో సివిల్ వివాదాల పరిష్కారానికి దివానీ న్యాయస్థానాలు, క్రిమినల్ కేసుల పరిష్కారానికి నిజామత్ న్యాయ స్థానాలు, కేంద్ర స్థాయిలో ఈ కేసులు పరిష్కారానికి సదర్ దివానీ అదాలత్, సదర్, నిజామత్ అదాలత్ అని ఏర్పాటు చేశారు
2. విలియం బెంటిక్ కాలంలో 1833 చార్టర్ చట్టానికి అనుగుణంగా లార్డ్ మెకాలే (1834) చైర్మన్‌గా మొదటి లా కమిషన్ ఏర్పాటయ్యింది
3. 1773 రెగ్యులేటింగ్ చట్టం ద్వారా సుప్రీం కోర్టు ఏర్పాటయ్యింది
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 2, 3 డి) 3

**197. మాగ్నాకార్టా ఆఫ్ ఇంగ్లిష్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటలెక్చువల్ చార్టర్ ఆఫ్ ఇండియాగా ఏ నివేదికను అభివర్ణిస్తారు?**
ఎ) హంటర్ కమిషన్ సిఫారసులు
బి) ఆడమ్స్ రిపోర్ట్
సి) ఉడ్స్ డిస్పాచ్
డి) సాడ్లర్ నివేదిక

**198. వ్యక్తులు వారికి సంబంధించిన అంశాలను సరిగా జతచేయండి.**
1. బెనారస్ సంస్కృత కళాశాల ఎ. సర్ విలియమ్ జోన్స్
2. కలకత్తాలో మదర్సా స్థాపన బి. విలియం వార్డ్
3. బెంగాల్ మొదటి ప్రెస్ ఏర్పాటు సి. వారెన్ హేస్టింగ్స్
4. రాయల్ ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ డి. జోనాథన్ డంకన్
ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి డి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**199. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : బ్రిటిస్ పాలన భారత వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించింది. రైతులు తిండి గింజలు కూడా పండించుకోలేని స్థితికి దిగజారారు
కారణం (ఆర్) : ఈస్ట్ ఇండియా కంపెనీ దేశంలో సంప్రదాయ బద్దంగా భారతీయ రైతాంగం పండించే ఆహార పంటలకు బదులుగా వారి ఎగుమతుల కోసం వాణిజ్య పంటలు పండించాల్సిందిగా ఆదేశించింది. ఈ పరిస్థితి ఆహార కొరతకు దారి తీసింది
ఎ) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
బి) (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
సి) (ఎ) సరైనది, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సరైనది కాదు, (ఆర్) సరైన వివరణ

**200. బ్రిటిష్ వారి దోపిడి దారి విధానాన్ని వివరిస్తూ ఆర్‌సీ దత్ రాసిన ఆంగ్ల రచన ఏది?**
ఎ) ఎకనామిక్ హిస్టరీ ఆఫ్ ఇండియా
బి) పావర్టీ ఆఫ్ ఇండియా
సి) ఎస్సేస్ ఆన్ ఇండియన్ ఎకనమిక్స్
డి) పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 178.బి | 179.సి | 180.ఎ | 181.బి |
| 182.సి | 183.డి | 184.బి | 185.ఎ |
| 186.బి | 187.సి | 188.బి | 189.డి |
| 190.డి | 191.డి | 192.ఎ | 193.సి |
| 194.సి | 195.ఎ | 196.సి | 197.సి |
| 198.బి | 199.ఎ | 200.ఎ | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్